# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన జిల్లా నేతలు


బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి


బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్లు బాలరాజు, రవికుమార్

**గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఆయన తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి, పలువురు నాయకులు మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గుత్తాతోపాటు పలువురు నాయకులు కలిశారు.**


బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మొక్క అందజేస్తున్న ఆ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, పార్టీ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

# మిగ్‌జాం ఎఫెక్ట్

మిగ్‌జాం తుఫాన్ ఎఫెక్ట్ ఉమ్మడి నల్లగొండ జిల్లాను తాకింది. తుఫాన్ ప్రభావంతో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ముసురు అలుముకున్నది. వర్షంతో వీధులన్నీ బురదమయంగా మారాయి. చలితీవ్రత పెరుగడంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సిన వారు గొడుగులు, స్వెటర్లు ధరించి వెళ్లారు. వర్షంతో వ్యవసాయ పనులకు స్వల్ప ఆటంకం కలిగింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడవకుండా టార్ఫాలిన్లు కప్పారు. సూర్యాపేట జిల్లాకు ఆరెంజ్, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. తుఫాన్ ఎఫెక్ట్ మరో రెండ్రోజులపాటు కొనసాగే అవకాశం ఉంది.


సూర్యాపేట పట్టణంలో కురుస్తున్న వర్షం


నందికొండలో కురుస్తున్న వర్షం


నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్‌లో..


మిర్యాలగూడ పట్టణంలో..


నల్లగొండలో గొడుగు సాయంతో వెళ్తున్న మహిళ


ఆత్మకూరు(ఎం)లో..


మఠంపల్లిలో కురుస్తున్న వర్షం

# బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు అండగా నిలువాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

- సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన కొనసాగింది
- ప్రజల నిర్ణయాన్ని శిరసా వహిస్తా
- రాజకీయాల్లో గెలుపోటములు సహజం
- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, డిసెంబర్ 5: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోనే ఉంటూ వారికి ఎల్లవేళలా అండగా నిలువాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సూచించారు. మంగళవారం పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకొని రెండు పర్యాయాలు రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన సాగిందని చెప్పారు. ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ కార్యకర్తలను కాపాడుకొని ప్రజల పక్షాన ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో ప్రజల నిర్ణయాన్ని శిరసా వహిస్తానని పేర్కొన్నారు. అధికారం లేక పోయిన ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తానన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఎవరూ అధైర్య పడవద్దని సూచించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అన్నారు. రానున్న స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్, వడిత రమేష్, నేనావత్ కిషన్‌నాయక్, హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, కంకణాల వెంకట్‌రెడ్డి, ఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు టీవీఎన్‌రెడ్డి, లోకసాని తిరుపతయ్య, ముత్యాల సర్వయ్య, రమావత్ దశ్రునాయక్, రాజీనేని వెంకటేశ్వర్‌రావు, వల్లపురెడ్డి, నాయకులు ముచ్చర ఏడుకొండలు, రమావత్ రమావత్ రమేష్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, కేసాని లింగారెడ్డి, మాధవర్ శ్రీనివాస్‌రావు, మునగాల అంజిరెడ్డి, రేటినేని ముత్యంరావు, నరేందర్‌రావు తదితరులున్నారు.


సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

# పోటాపోటీగా కరాటే కుస్తీలు

- నల్లగొండలో రాష్ట్ర స్థాయి బాలబాలికల కరాటే పోటీలు ప్రారంభం

నల్లగొండ రూరల్, డిసెంబర్ 5 : క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుందని, యువత క్రీడలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నల్లగొండ కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం రాష్ట్ర స్థాయి అండర్-14, 17 బాలబాలికల కరాటే పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు ఆటల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు. కరాటే తో వ్యక్తిగత ధైర్యంతోపాటు శారీరక దృఢత్వం అభివృద్ధి చెందుతుందన్నారు. బాలబాలికలు క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ వాసుదేవరావు, జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి దాసోజు నరసింహాచార్యులు, ఉపాధ్యా యులు రవీందర్, విమల, నాగరాజు, ధర్మేం దర్‌రెడ్డి, గఫార్, కవిత, శ్రీనివాస్‌రావు, యాదయ్య, షరీఫ్, కరాటే కోచ్‌లు పాల్గొన్నారు.


నల్లగొండలో కరాటే పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్